తెలుగు దినపత్రిక
https://aksharagalam.com
# అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం

పేజీలు: 8 | వెల: 3 | సంపుటి:3 | సంచిక: 219

మంగళవారం 13, జనవరి 2026

॥ ఎడిటర్: దయాకర్ రెడ్డి ॥

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

- డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ




హైదరాబాద్,జనవరి 12(అక్షరగళం): సంక్రాంతి వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తించనుంది. జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1 నుంచి గతేడాది

మిగతా 2లో..

- శాఖ మంత్రికి తెలియకుండానే టికెట్ ధరల పెంపు ఉత్తర్వులు
- సినీ ఇండస్ట్రీని తాను పట్టించుకోవడంలేదన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ఒక్కో హీరో సినిమా విషయంలో ఒక్కో రకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం
- ప్రభాస్ రాజాసాబ్ సినిమాకు చివరిదాకా ఆటంకాలు.. ఓపెనింగ్ కలెక్షన్లపై ప్రభావం
- చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు'కు ఏ అడ్డంకీ లేకుండా ధరల పెంపునకు అనుమతి





# సినిమాటోగ్రఫీ శాఖలో ఏం జరుగుతోంది?

**తెలుగు సినీ పరిశ్రమ విషయంలో తెలంగాణ ప్రభుత్వ పెద్దల్లో విభేదాలు తలెత్తాయా? పరిశ్రమ ప్రముఖుల పట్ల వ్యవహరించాల్సిన తీరుపై ఏకాభిప్రాయం లేదా? అంటే అవుననే అభిప్రాయాలే వినిపిస్తున్నాయి. స్టార్ హీరోల సినిమాలకు మొదటివారం టికెట్ ధరల పెంపు విషయంలో తలెత్తిన వివాదమే ఇందుకు కారణమని తెలుస్తోంది.**

హైదరాబాద్,జనవరి 12:(అక్షరగళం): పుష్ప-2 సినిమా చూసేందుకు ఆ సినిమా హీరో అల్లు అర్జున్.. థియేటర్ కు వెళ్లిన సమయంలో తొక్కిసలాట జరిగి ఓ మహిళ ప్రాణాలు కోల్పోవడంతోపాటు ఆమె కుమారుడు ఇప్పటికీ కోలుకోకపోవడం, దీంతో ఇకపై సినిమా టికెట్ ధరల పెంపునకు అనుమతించబోమని ప్రభుత్వం ప్రకటించడం తెలిసిందే. అయితే ఆ తరువాత సినీ నిర్మాతలు కోర్టుకు వెళ్లి ధరల పెంపునకు అనుమతి తెచ్చుకునే ప్రయత్నం చేశారు. ఒకటి రెండు సినిమాల విషయంలో ఇలా జరగడంతో.. ప్రభుత్వం మళ్లీ పవన్ కల్యాణ్ 'ఓజీ' సినిమా నుంచి టికెట్ ధరల పెంపునకు తిరిగి అనుమతి ఇవ్వడం మొదలుపెట్టింది. అయితే సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాత్రం ఇందుకు సుతరామూ ఇష్టపడటంలేదు. ధరల పెంపునకు అనుమతి ఇవ్వవద్దన్న నిర్ణయానికే ఆయన కట్టుబడి ఉన్నారు. అయినా.. మంత్రితో సంబంధం లేకుండానే ధరల పెంపు ఉత్తర్వులు ఆ శాఖ నుంచి వెలువడుతున్నాయి.

నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 సినిమాకు ధరల పెంపు సమయంలో మీడియా ప్రతినిధులు ఇదే విషయంపై మంత్రి కోమటిరెడ్డిని ప్రశ్నించగా.. తాను అనుమతి ఇవ్వలేదని, అధికారులు తనకు తెలియకుండా ఇచ్చారని చెప్పారు. అయితే ఇటీవల విడుదలైన పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన రాజాసాబ్ సినిమా విషయంలో మాత్రం ఇది వివాదానికి దారితీసింది.

మిగతా..2లో




## చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

- ఆ మేరకు బ్యాంక్‌తో అనుసంధానించండి
- అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో సిఎం రేవంత్

హైదరాబాద్,జనవరి 12(అక్షరగళం): వాహనాలకు చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. అవి ఎంతోకాలం పెండింగ్‌లో లేకుండా వెంటనే వారి ఖాతాల నుంచి కట్ అయ్యేలా చూడాలన్నారు. యూసుఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. వాహనంపై చలాన్ పడిన

మిగతా..2లో

- వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం
- రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్




## అశాస్త్రీయంగా జిల్లాల విభజన

హైదరాబాద్,జనవరి 12(అక్షరగళం): తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన

మిగతా..2లో

## జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు

- పక్కాగా పనిదినాలు..కూలీ అమలు
- గుంతలు తవ్వే కార్యక్రమానికి చెల్లుచీటీ
- వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు
- పాక్, బంగ్లాలో హిందూమహిళలను ప్రధానిని చేయమంటారా
- ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్

హైదరాబాద్,జనవరి 12(అక్షరగళం): వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు.

మిగతా..2లో



## భూ భారతిలో లోపం ఉందా?

"రాష్ట్రంలో కొత్త కుంభకోణం వెలుగు చూసింది. కొందరు మీసేవ కేంద్రాల నిర్వాహకులు భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను ప్రభుత్వ ఖజానాకు జమ కాకుండా స్వాహా చేసినట్లు వెల్లడైంది. కొనుగోలుదారులు చెల్లించిన స్టాంపు డ్యూటీ మొత్తంలో 10 శాతం మాత్రమే ప్రభుత్వానికి చేరేలా చేసి.. 90 శాతం సొమ్మును తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నట్లు తేలింది."

**ప్రభుత్వ ఖజానాకు రాకుండా దారి మళ్లింది**
**రూ.42 కోట్లు మాత్రమేనా?**
**స్టాంపు డ్యూటీ సొమ్ము కాజేతలో భారీ కుంభకోణం జరిగిందన్న అనుమానాలు**




హైదరాబాద్,జనవరి 12: (అక్షరగళం): రాష్ట్రంలో కొత్త కుంభకోణం వెలుగు చూసింది. కొందరు మీసేవ కేంద్రాల నిర్వాహకులు భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను ప్రభుత్వ ఖజానాకు జమ కాకుండా స్వాహా చేసినట్లు వెల్లడైంది. కొనుగోలుదారులు చెల్లించిన స్టాంపు డ్యూటీ మొత్తంలో 10 శాతం మాత్రమే ప్రభుత్వానికి చేరేలా చేసి.. 90 శాతం సొమ్మును తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నట్లు తేలింది. తొలుత ఇది యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాలకు మాత్రమే పరిమితమైందని అనుకున్నప్పటికీ.. రాష్ట్ర వ్యాప్తంగా ఈ అక్రమం చోటుచేసుకున్నట్లు నిర్ధారణ అయింది. ప్రభుత్వానికి రావాల్సిన సొమ్ములో రూ.42 కోట్లను అక్రమార్కులు కాజేశారని తమ విచారణలో వెల్లడైనట్లు అధికారులు ప్రకటించారు. కానీ, రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కుంభకోణంలో ఇంత తక్కువ మొత్తం ఉండబోదని, సర్కారుకు భారీగానే నష్టం చేకూరిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు అసలు విషయాన్ని దాచిపెట్టి.. కొసరు మాత్రమే వెల్లడిస్తున్నారని అంటున్నారు.

స్టాంపు డ్యూటీ కుంభకోణం జరగడానికి కారణం భూ భారతి పోర్టల్‌లో లోపాలేనన్న విమర్శలు వస్తున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణిని పక్కన పెడుతూ.. కాంగ్రెస్ సర్కారు

మిగతా..2లో




## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

- విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి
- తెలంగాణకు సుప్రీం ధార్మసనం సూచన
- కేటాయింపులకు మించి వాడొరదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్

న్యూఢిల్లీ,జనవరి12(అక్షరగళం): పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్

మిగతా..2లో

## సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం

- పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,జనవరి 12(అక్షరగళం): సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటరమణ వెలువరించిన సమ్మక్క ది గ్లోరీ ఆఫ్ మేడారం అనే పుస్తకాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ఆవిష్కరించారు. మేడారంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, మేడారం వడ్డే పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ములుగు డిపిఆర్ఓ రఫీ తదితరులు

మిగతా..2లో



## అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

- ఎరువులు ఇవ్వలేని వాడు ఏం ఉద్ధరిస్తాడు..?
- గెలిచిన సర్పంచ్‌లతో కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం
- ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు

మహబూబ్‌నగర్,జనవరి12(అక్షరగళం): అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువులే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

మిగతా..2లో



# భూ భారతిలో లోపం ఉందా?




(మొదటి పేజీ తరువాయి)

లోపభూయిష్టమైన భూ భారతిని తీసుకొచ్చిందనే ఆరోపణలూ వెల్లువెత్తున్నాయి. అయితే.. ఈ కుంభకోణం భూ భారతి వచ్చాక ప్రారంభమైంది కాదని, ధరణి అమల్లో ఉన్నప్పటి నుంచి కొనసాగుతోందని సీసీఎల్ఏ ఆడిట్ లో తేలినట్లు అధికారులు చెబుతున్నాయి. ఆరేళ్ల క్రితం 2020లో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ బాధ్యతలను ధరణి ద్వారా తహసీల్దార్లకు అప్పటి కేసీఆర్ ప్రభుత్వం అప్పగించింది. అయితే మీసేవ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్టాంపు డ్యూటీ చెల్లించాక.. అవి ప్రభుత్వ ఖాతాలో జమ అయ్యాయా, ఎంత జమ అయ్యాయి అని తహసీల్దార్లు క్రాస్ చెక్ చేసే వ్యవస్థను పోర్టల్ లో ఏర్పాటు చేయలేదు. దీంతో ఆ అంశాన్ని చెక్ చేయకుండానే తహసీల్దార్లు రిజిస్ట్రేషన్ చేస్తూ వస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు అక్రమార్కులు స్టాంపు డ్యూటీ చెల్లింపు సమయంలోనే మాల్ వేర్ ను ఉపయోగించి దోపిడీకి పాల్పడ్డారు. భూ భారతి పోర్టల్ కు నకిలీ చెల్లింపు యాప్ ను జోడించి.. కొనుగోలుదారులు చెల్లించిన మొత్తం సొమ్మును ప్రభుత్వ ఖాతాలో జమ చేసినట్లుగా రసీదు ఇచ్చారు. కానీ, ఆ తరువాత అందులో 10 శాతానే ప్రభుత్వ ఖాతాకు పంపించి మిగిలిన మొత్తాన్ని తమ ఖాతాలకు మళ్లించుకున్నారు.

గత ఆరేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 52 లక్షల లావాదేవీలు జరగగా.. ప్రభుత్వానికి స్టాంపు డ్యూటీ రూపంలో రూ.13 వేల కోట్లు వచ్చాయని సీసీఎల్ఏ ఆడిట్లో తేల్చారు. అయితే ఇందులో 4300 లావాదేవీలకు సంబంధించిన స్టాంపు డ్యూటీ మాత్రం మొత్తం జమ కాలేదని గుర్తించారు. వీటి ద్వారా రూ.42 కోట్లు దారి మళ్లినట్లు నిర్ధారించారు. ఇందుకు భూ భారతిలోని లోపాలనే అక్రమార్కులు వాడుకున్నట్లు అధికారులు ప్రకటించారు. దీనిపై లోతైన విచారణ జరపనున్నట్లు, ఈ 4300 లావా దేవీలను మరోసారి ఆడిట్ చేసి.. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు ప్రభుత్వానికి రాకుండాపోయిన రూ.42 కోట్లను రికవరీ చేయనున్నట్లు తెలిపారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. అధికారులు చెబుతున్న లెక్కలపై మాత్రం అందరిలోనూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆరేళ్లుగా కుంభకోణం జరిగితే.. అది కూడా 52 లక్షల లావాదేవీలు జరిగి.. ప్రభుత్వానికి రూ.13 వేల కోట్ల ఆదాయం సమకూరినప్పుడు.. అక్రమానికి అవకాశం ఉన్నచోట రూ.42 కోట్లే పక్కదారి పట్టాయా? అన్నది అనుమానంగా మారింది. పైగా, మీసేవ కేంద్రాల నిర్వహకులు మాత్రమే ఈ కుంభకోణానికి పాల్పడ్డారా?వారికి రెవెన్యూ శాఖ నుంచి సహకారం అందిందా? అన్నదీ అనుమానంగా మారింది. దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు బయట పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాల న్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయిం చడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపా యంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి పొన్న ప్రభాకర్, డిజిపి శివధర్ రెడ్డి, సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అశాస్త్రీయంగా జిల్లాల విభజన

(మొదటి పేజీ తరువాయి)

ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్ధవంతం చేయడానికి అవసరమన్నారు.గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక




సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బ్జడెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారదులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ఫైల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ.227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు.ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. తాను ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తీసుకుందామని అనుకున్నా.. ఏదో ఒక పని వచ్చి పడుతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు.

ఉద్యోగులే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం. ఉద్యోగుల్లో కూడా నేను అంటే నచ్చని వారు చాలా మంది ఉండొచ్చు. నేను వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12వేల కోట్లు మేర పెండింగ్‌లో ఉన్నాయి. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయి. పన్నులు పెంచాల్సిన అవసరం లేదు. సరిగా వసూళ్లు చేస్తే చాలు'అని అన్నారు.

## జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ-జీ రామ్ జీ ద్వారా గోడౌన్లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు.

గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడుసార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు. హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

(మొదటి పేజీ తరువాయి)

లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గ నిర్దేశం చేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది. అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుం టున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదిం చిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల



వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించు కునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.


## యూరియా వాడకం తగ్గించండి

**ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుంది**

**రైతులకు మంత్రి తుమ్మల సూచన**

**డ్రోన్ స్ప్రేను ప్రారంభించిన మంత్రి**

ఖమ్మం,జనవరి12(అక్షరగళం): పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినయోగం తగ్గిస్తే ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుం దన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం చింత గుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తాను పురుగుల మందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడించారు. అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా



వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు. ప్రతిపక్షాలు యూరియా మీద పబ్బం గడపాలని చూస్తున్నాయని విమర్శలు గుప్పించారు. పామాయిల్, కొబ్బరికి డ్రోన్ అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా మిషన్లు కనిపెట్టాలని శాస్త్రవేత్తలను కోరారు. అన్ని దేశాల్లో మన దేశం నంబర్ వన్ అని, అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్‌గా ఉండాలనేదే తన ఆకాంక్షని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## సినిమాటోగ్రఫీ శాఖలో ఏం జరుగుతోంది?

(మొదటి పేజీ తరువాయి)

ధరల పెంపుకోసం చిత్ర నిర్మాతలు కోర్టుకు వెళ్లగా.. ప్రభుత్వం అనుమతి ఇవ్వవచ్చంటూ కోర్టు పేర్కొంది. అంతేకాదు.. ధరలు పెంచితే తప్పేంటనిన కూడా వ్యాఖ్యానించింది. సినిమా ఏమీ నిర్బంధం కాదని, టికెట్ ధర ఎక్కువ ఉందని భావించిన వారు.. వారం రోజులు ఆగి ఆ తరువాత సినిమా చూడవచ్చు కదా అని కూడా కోర్టు వ్యాఖ్యానించింది. ప్రీమియర్ షోలకూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ, తీరా ప్రీమియర్ షోలు ప్రారంభిద్దామనుకున్న సమయానికి ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వలేదు. దీంతో సినిమా విడుదలైన రోజు మార్నింగ్ షో దాకా ఆన్ లైన్ లో టికెట్ బుకింగ్ ఓపెన్ కాలేదు. ఆ తరువాత షోకి ఓపెన్ అయినా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

సాధారణంగా పెద్ద హీరోలు, భారీ బడ్జెట్ సినిమాలకు అయిన ఖర్చును రాబట్టుకునేందుకు నిర్మాతలు ఇలా టికెట్ రేట్ల పెంపును ఆశ్రయిస్తారు. తద్వారా ఆ సినిమాకు నెగెటిక్ టాక్ వచ్చినా.. ఒకటి రెండు రోజుల్లోనే సగంలో సగమైనా కలెక్షన్లు వస్తాయని భావిస్తారు. రాజాసాబ్ విషయంలో టికెట్ రేట్ల పెంపు విషయంలో నెలకొన్న సందిగ్ధంతో కలెక్షన్లపై భారీగా దెబ్బ పడింది. సినిమాకు నెగెటివ్ టాక్ రావడంతో వచ్చే ఓపెనింగ్ కలెక్షన్లు కూడా రాకుండాపోయాయి. దీంతో నిర్మాత భారీగా నష్టపోయే పరిస్థితులు తలెత్తాయి. కానీ, మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాకు వచ్చేసరికి మాత్రం అంతా సవ్యంగా సాగిపోయింది. టికెట్ల రేట్ల పెంపునకు అనుమతి లభించింది. ఆ సినిమా యావరేజ్ గానే ఉందన్న టాక్ వచ్చినా.. ఓపెనింగ్స్ మాత్రం భారీగా వచ్చాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వద్ద టికెట్ రేట్ల పెంపు అంశాన్ని మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు.

మరో వివాదాస్పద అంశంపై ప్రెస్ మీట్ నిర్వహించిన సందర్భంగా మంత్రిని సినిమాల గురించి ప్రశ్నించగా.. తాను సినిమా పరిశ్రమ గురించి పట్టించుకోవడంలేదని చెప్పారు. రేట్ల పెంపుకోసం తన వద్దకు రావద్దని ఎప్పుడో చెప్పానని, ఎవరే తన వద్దకు రావడంలేదని అన్నారు. కానీ, టికెట్ల రేట్లు ఎలా పెరుగుతున్నాయో, ఎవరు అనుమతిస్తున్నారో తనకు తెలియదని పేర్కొన్నారు. దీంతో ఆ శాఖలో ఏం జరుగుతోందన్న చర్చ మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా అనుమతులు ఇస్తున్నారా? మంత్రితో సీఎంకు విభేదాలు తలెత్తాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

(మొదటి పేజీ తరువాయి)

డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది. సోమవారం సాయంత్రం అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 2023, జులై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2026 జనవరి మాసంలో తీసుకునే జీతంతో కలిపి ఈ డీఏ చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వివరించింది. జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఉద్యోగులకు సైతం ఈ డీఏను వర్తింప చేయనున్నారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడా ఈ డీఏ కింద నిధులు చెల్లించనున్నారు. 30.03 శాతం నుంచి 33.67 శాతానికి ఈ డీఏను ప్రభుత్వం సవరించిన విషయం విదితమే.

## అబద్దపు హామీల అధికారానికి రెండేళ్లు

(మొదటి పేజీ తరువాయి)

పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసిండ్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్లుండె, ఇప్పుడు ఎట్లున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసిండ్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, లవోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

## సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు. మేడారం జాతర ను కళ్ళ ముందుంచేలా విస్తృత సమాచారంతో కూడిన ఈ సమ్మక్క గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకం వెలువరించడం పట్ల రచయితను మంత్రి సీతక్క అభినందించారు. మేడారం జాతరలో గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు, మొక్కులు, జాతర జరిగే తీరు, వివిధ రాష్ట్రాలనుండి వచ్చే గిరిజన జాతుల సంస్కృతీ సాంప్రదాయాలు, మీడియా కవరేజి, జాతరలో ఎదురయ్యే ఇబ్బందులు... ఇలా భిన్న అంశాలపై ఈ సమ్మక్క పుస్తకం ముద్రించడం జరిగింది.


తెలుగు దినపత్రిక
https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం


# తెలంగాణ రౌండప్

## మేడిగడ్డలో విధి దీపాలు ఏర్పాటు



**ఆమనగల్లు, జనవరి 12 (అక్షర గళం):** అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీలో సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ ఆధ్వర్యంలో సోమవారం నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని విధి దీపాలు మరమ్మతులకు గురవడంతో గ్రామ పంచాయతీలో ప్రజలు రాత్రి సమయంలో వెలుతురు లేక ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా మరమ్మతులకు గురైన వాటి స్థానంలో నూతన విధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగన్ వార్డు మెంబర్లు మల్లేష్, దేవేందర్, తావుర్య సీతారాం, కవిత మణిపాల్, భారతి మణిపాల్ నాయకులు భాస్కర్, సురేష్, రాజ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**ఆమనగల్లు, జనవరి 12 (అక్షర గళం):** కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి, బాటసారులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ మాట్లాడుతూ.. దేశంలోని మహిళలకు శ్రీమతి ప్రియాంక గాంధీ స్ఫూర్తిదాయకం అని, ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు రాజకీయాలలో రాణించాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, శంకర్ కొండ తండా సర్పంచ్ మండ్లి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, బ్లాక్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, నాయకులు జగ్గరం నాయక్, కండె సాయి, శేఖర్ గౌడ్, నాజర్, కుమార్ గౌడ్, శ్రీధర్ నాయక్, ఎండి గౌస్, రహీం, రాజ్య నాయక్, హేర్య నాయక్, శ్రీను నాయక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

**- పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్**

**ఆమనగల్లు, జనవరి 12 (అక్షర గళం):** క్రీడలతో స్నేహ సంబంధాలు పెరుగుతాయని పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం కడ్తాల్ మండలం బాలాజీ నగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామాల్లో క్రీడలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గెలుపు ఓటములను సమానవంగా స్వీకరించి మున్ముందుకు రాణించేలా కృషి చేయాలని క్రీడాకారులకు ఉగ్ర సూచించారు. అందరూ ఐక్యతతో గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిచ్చ నాయక్, గ్రామ సర్పంచ్ అమర్ సింగ్ నాయక్, ఉపసర్పంచ్ రమేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ చేగూరు వెంకటేష్, కృష్ణ నాయక్, తులసి రామ్ నాయక్, గ్రామ యువకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆమనగల్లులో చిరంజీవి అభిమానుల సందడి

**ఆమనగల్లు, జనవరి 12 (అక్షర గళం):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్ వద్ద మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా విడుదల సందర్భంగా సోమవారం ఆయన అభిమానులు సందడి చేశారు.

చిరంజీవి చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకు న్నారు. సినిమా పాటలను వీక్షిస్తూ అభిమానులు డాన్సులు చేశారు.

ఈ సందర్భంగా అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేడుకల్లో ఆమనగల్లు చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు బిక్కుమండ్ల నర్సింహా, జెనిగేల గిరి యాదవ్, ఎటిఎం సాయి, నర్సింహా, అంకం సత్యం, నాజర్, రఫీ, ఏలే శివ, సంతు తదితరులు ఉన్నారు.



## పాపిశెట్టి రాము జన్మదిన వేడుకలు

**ఆమనగల్లు,జనవరి 12 (అక్షర గళం):** ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము జన్మదిన వేడుకలు సోమవారం వెల్దండ మండలం శంకర్ కొండ తండాలో పాపిశెట్టి రాము అభిమానులు ఘనంగా నిర్వహించారు.

కేక్‌కట్ చేసి ఆయనకు తినిపించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవా చేయాలని వారు ఆకాంక్షించారు.

వేడుకల్లో శంకర్ కొండ తండా సర్పంచ్ రవీందర్ నాయక్, ఉప సర్పంచ్ పరమేశ్వరి విజయ్, వార్డు సభ్యులు గోపాల్, నాయ కులు శ్రీను నాయక్, భుజంగం, పూసల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**ఆమనగల్లు, జనవరి 12 (అక్షర గళం):** కడ్తాల్ మండల కేంద్రంలో వాయనాడు ఎంపీ ఏఐసిసి అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సభావత్ బిచ్య నాయక్, పట్టణ అధ్యక్షులు మాలే మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ చేగురు వెంకటేష్ మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి పేద కుటుంబాన్ని అక్కున చేర్చే విధంగా బడుగు బలహీన వర్గాలకు గాంధీ కుటుంబం ఎన్నో సంస్కరణలు తెచ్చి ఆదుకోవడం జరిగిందన్నారు. బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని నీరుగారిచే విధంగా పేరు మార్చి అటల్ బిహారి వాజ్పేయి పేరు వచ్చే విధంగా బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరించి పేద ప్రజలపై భారాన్ని మోపి వారి కడుపున కొట్టే విధంగా ప్రయత్నం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్లు రాయకండి బిక్షపతి, కరుణాకర్ గౌడ్, ప్రేమ జవహర్లాల్, ఉపసర్పంచ్లు యాదగిరి రెడ్డి, హిరాసింగ్ నాయక్, వార్డు సభ్యులు మంకీ మహేష్, సిహెచ్ మహేష్, కరుల రమేష్, కరోల పెరుమళ్ళ, మల్లయ్య, లక్ష్మయ్యలక్పతి, నాయక్ జహంగీర్, బాబా, షాబుద్దీన్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోసు రవి, భాను కిరణ్, తులసి రామ్ నాయక్, రాఘవులు, చందోజి, వినోద్ నాయక్, వినోద్, జాంగిర్ అలీ, రామకృష్ణ, శంకర్, విష్ణు, రాజేష్, సత్యం యాదవ్ , ఇమ్రాన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**- తల్లోజు ఆచారి**

**ఆమనగల్లు, జనవరి 12 (అక్షర గళం):** నేటి యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి తెలిపారు. సోమవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఏబీవీపీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ.. భారతదేశ ప్రఖ్యాతిని, మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. భారతదేశంలోనూ, పాశ్చాత్య దేశాల్లోనూ తన గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారాన్నారు. యువతకు స్ఫూర్తిగా, మార్గనిర్దేశకుడిగా నిలిచిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చేవెళ్లలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమన్నారు. మందలో ఒకడిగా కాకుండా.. వందలో ఒకడిగా ఉండాలంటూ ప్రతి ఒక్కరిని ఆయన ఆలోచింపజేశారన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, మాజీ వైస్ ఛైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్లు గోరటి గీత నర్సింహా, చెక్కల లక్ష్మణ్, విజయ్ కృష్ణ, చెన్నకేశవులు, ఝాన్సీ శేఖర్, దివ్య శ్రీకాంత్ సింగ్, బీజేపీ మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్ కెకె, మున్సిపల్ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి నాయకులు దొంతు విశ్వనాథం, గన్నోజు భాస్కర్ చారి, ముక్తాల వెంకటయ్య, దొంతు సత్యం, రవి రాథోడ్, పాతకోట శ్రీశైలం శిరి, ఎర్రవోలు మహేష్, వరికుప్పల శ్రీనివాస్, లండం మల్లేష్, గోరటి భారత్, అంజి, శివ, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.





## మానసిక ఉల్లాసానికి క్రీడలు

**- సర్పంచ్ శానమోని సత్యం**

**ఆమనగల్లు, జనవరి 12 (అక్షర గళం):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని ఆరోగ్యంగా జీవించాలని సర్పంచ్ శానమోని సత్యం పేర్కొన్నారు. సోమవారం ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ శానమోని సత్యం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడకారులతో ఆయన పరిచయం చేసుకొని టాస్ వేశారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ సరదాగా బ్యాటింగ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని చెప్పారు. ఈ పోటీలలో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం విద్య, ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.



## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం...

**ముకురాలలో మాజీ సర్పంచ్ కొత్తా నరేందర్ రెడ్డి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం..**

**రక్తదానం- ప్రాణదానం : ది యువశక్తి ఫౌండేషన్.**

**కల్వకుర్తి, జనవరి 12(అక్షరగళం):** కల్వకుర్తి మండల పరిధిలోని ముకురాల గ్రామంలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం సోమవారం విజయవంతంగా ముగిసింది. ముకురాల గ్రామ యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఆనంద్ పేర్కొన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని ముకురాల గ్రామ మాజీ సర్పంచ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.

ఈ సందర్భంగా కొత్తా నరేందర్ రెడ్డి జ్ఞాపకార్థం సూచికంగా గ్రామ యువకులు రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని ఒకరు రక్తదానం చేయడం ద్వారా ముగ్గురు ప్రాణాలు కాపాడిన వాళ్ళు అవుతారని అన్నారు. ఇటువంటి పుణ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముకురాల గ్రామ యువకులకు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు అభినందనలు తెలిపారు. కొత్తా నరేందర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారి ఆశయాలను సమాజానికి ఉపయోగపడే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో 50 యూనిట్స్ రక్తాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ నిర్వాహకులు మహేందర్ శ్రీకాంత్ ఆనంద్ మల్లేష్ గ్రామ యువకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మాఫియా..!

- 4300స్లాట్ ల డబ్బులు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయి?
- ట్రెజరీ ఖాతాలోకి పోవాల్సిన సొమ్ము ఎవరి ఖాతాలోకి పోతున్నాయి?
- అది ఫ్యూచర్ సిటీ కాదు రియల్ ఎస్టేట్ సిటీ
- భూ భారతిలో అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలి
- బీఆర్ఎస్ నేత దూదిమెట్ల బాలరాజు యాదవ్ డిమాండ్

**హైదరాబాద్,జనవరి 12 (అక్షర గళం):** రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ మాఫియా నడుస్తోంది. భూ భారతి తో పారదర్శకత తీసుకు వస్తాం అని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థం అవుతుంది. ధరణి పై అనేక ఆరోపణలు చేసిన ప్రభుత్వం ఇవాళ భూ భారతి ద్వారా అక్రమాలకు అడ్డా అయింది.



52 లక్షల స్లాట్ బుక్ చేస్తే 4300స్లాట్ ల డబ్బులు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయి. ప్రభుత్వ సొమ్ము ఎటు పోతుంది? ఆ సొమ్ము ఇప్పుడు ఎవరి ఖాతాలకి పోయినవి చెప్పాలి. యాదాద్రి,రంగారెడ్డి జిల్లా, జనగామ జిల్లాలో జరిగిన అక్రమ లావాదేవీలు ఎవరి ఖాతాలకు పోయినవి.ట్రెజరీ ఖాతాలోకి పోవాల్సిన సొమ్ము ఎవరి ఖాతాలోకి పోతున్నాయి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పాలి.

రంగారెడ్డి జిల్లాలో లక్షల ఎకరాలు భూమిని నిషేధిత జాబితాలో చేర్చి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇవాళ రైతులు రుణమాఫీ కాలేదని కోర్టు కు వెళ్ళారు. స్వయంగా కోర్టు యాదాద్రి జిల్లా కలెక్టర్ కు , వ్యవసాయ శాఖ అధికారుల కు నోటీస్ లు ఇచ్చారు. రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. గతంలో ధరణిపై అనేక ఇబ్బందులు పెట్టీ భూ భారతి తెచ్చారు

ఇప్పుడు మళ్ళీ భూ భారతి ఎందుకు తప్పుదోవ పట్టింది? ఫ్యూచర్ సిటీలో అసైన్డ్‌ల్యాండ్‌లు గుంజుకుంటుంది. ఆ భూములను ప్రభుత్వ పెద్దలు లాక్కుంటున్నారు. అది ఫ్యూచర్ సిటీ కాదు రియల్ ఎస్టేట్ సిటీ. భూ భారతిలో అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలని మా పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం

# ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి..



**కల్వకుర్తి,జనవరి 12(అక్షరగళం):** కల్వకుర్తి మండల పరిధిలోని ముకురాల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సోమవారం కల్వకుర్తి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కుడుముల తిరుపతిరెడ్డి ఆహ్వాన మేరకు ఎంపీ మల్లురవి ముకురాల గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో మాట్లాడి సమస్యలను యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎల్లికల్ నుండి అన్నారం వరకు బీటి రోడ్డును మంజూరు చేయాలని తిరుపతి రెడ్డి మల్లు రవి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమాలను చేపడుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచును సన్మానించిన నంబి శంకర్

**కల్వకుర్తి, జనవరి 12(అక్షరగళం):** కల్వకుర్తి మండల పరిధిలోని ముకురాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి నివాసంలో సోమవారం తోటపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు రాజేష్ రెడ్డి వచ్చిన సందర్భంగా గుండూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నంబి శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి రాజు ఉన్నారు.




## మిత్ర ఫౌండేషన్‌కు అవార్డు..

**కల్వకుర్తి, జనవరి 13(అక్షరగళం):** సామాజిక సేవలో భాగంగా మిత్ర ఫౌండేషన్ చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా ఆదివారం హైదరాబాద్లోని తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతి శాఖ సౌజన్యంతో స్వామి వివేకానంద జయంతి సంక్రాతి పండుగను పురస్కరించుకొని జీసీఎస్ వల్లూరి ఆధ్వ ర్యంలో రవీంద్ర భారతీలో నిర్వహించిన కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ కల్వకుర్తికి ప్రతిష్టాత్మక ప్రైడ్ అఫ్ భారతరత్న అవార్డు 2026 అవార్డును మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల్ ఆచారి చేతుల మీదుగా కల్వకుర్తి మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీకాంత్‌కు ప్రధానం చేశారు.


## పేదలకు సేవ చేయడమే జీవిత లక్ష్యం..

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి.**

**కల్వకుర్తి, జనవరి 12(అక్షరగళం):** పేదలకు సేవ చేయడమే జీవితాశయమని ఆపదలో ఉన్న వారిని ఏ కష్టం వచ్చినా అధైర్య పడవద్దని ఆదుకుంటానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జకినాలపల్లి



మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఊరుకొండ మండల పరిధిలోని ఠాగూర్ తండాకు చెందిన రామావత్ లస్కర్ ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి నాయక్ ద్వారా సమాచారం తెలుసుకున్న అనిల్ రెడ్డి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం కింద 5000/-రవి నాయక్ ద్వారా అందజేశారు తండావాసులు పాల్గొన్నారు.



## సీఎం సోదరుడు కలిసిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

**కల్వకుర్తి, జనవరి 12(అక్షరగళం):** రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ ఇంచార్జ్ అనుముల తిరుపతిరెడ్డిని సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మైనారిటీ నాయకులు షానవాజ్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం..

**మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్..**

**సర్పంచ్ వారనాసి రాములమ్మ వెంకటేష్.**

**కల్వకుర్తి, జనవరి 12(అక్షరగళం):** క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర ధారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వెల్జాల్ సర్పంచ్ వారనాసి రాము ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందనలు తెలిపారు. మైదానంలో టాస్ వేసి మ్యాచ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని కాసేపు క్రికెట్ బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సిఎల్ శ్రీనివాస్ సర్పంచుతో వంటి పోటీలు గ్రామీణ స్థాయి క్రీడా ప్రతిభను వెలికి తీయడంలో ఎంతో దోవపడతాయని పేర్కొన్నారు. ఈ టోర్నమెంటును నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ముజీబ్ రహిమాన్ ఉప సర్పంచ్ శివ విజయ లక్ష్మి విజయ్ కుమార్ గుప్తా మండల సింగిల్





లమ్మ వెంకటేష్ అన్నారు. సోమవారం వెల్జాల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న విపిఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 12 క్రికెట్ టోర్నమెంట్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ సర్పంచుతో కలిసి కలిసి మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సాహించడమే లక్ష్యంగా ఇలాంటి టోర్నమెంట్ ఎంతో ఉపయోగపడుతుందని క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ సమన్వయ నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. క్రికెట్ టోర్నమెంట్ విండో మాజీ వైస్ చైర్మన్ కూన రవిగుప్త వార్డు సభ్యులు కవిత భాస్కర్ ఆంజనేయులు శేఖర్ శ్రీశైలం సుభాన్ శ్రీరాములు నాయకులు విష్ణు వర్ధన్ యాదవ్ పెంటయ్య ప్రకాష్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్ గుప్తా యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో షీటీమ్స్‌తో మహిళలకు, బాలికలకు భద్రత భరోసా..


**- షీ టీం ఇంచార్జ్ రజిత**

**కల్వకుర్తి, జనవరి 12(అక్షరగళం):** మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవని వెంటనే షీ టీంను సంప్రదించాలని షీ టీం ఇంచార్జ్ సబ్ ఇన్స్పెక్టర్ రజిత అన్నారు. సోమవారం కల్వకుర్తి బస్టాండ్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ వెంటనే షీ టీంను సంప్రదించాలని మహిళలు బాలికలు విద్యార్థినిలు బస్టాండులో మార్కెట్లో రద్దీ ప్రదేశాలలో వేధింపులకు గురి అయితే వెంటనే జిల్లా షీ టీమ్ మెంబర్ 87126 57676 లేదా డయల్ 100కు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వేధింపులకు గురి అయ్యే మహిళలు షీ టీంకు ఫిర్యాదు చేయాలని మహిళలు ఈ అవకాశాన్ని కంగావెంబడించిన జిల్లా షీ టీం లేదా డయల్ 100 కు ఫిర్యాదు చేయాలని షీ టీమ్ ఏఎస్ఐ విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా షీ టీం ప్రాముఖ్యత వివరించి విధుల గురించి మానవ అక్రమ రవాణా పోక్సో చట్టాల గురించి బాల్యవివాహాలు పరిమాణాల ఇవిటిజీ టిఎస్ఏఎఫ్ యాప్ తదితరాల అంశాల గురించి సోషల్ మీడియా పరిమాణాలపై






జి పాటిల్ ఆదేశాల మేరకు కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండ్ లో షీటీం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు బస్టాండ్లలో రద్దీ ప్రదేశాలలో బస్సులలో ప్రయాణించే క్రమంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన వినియోగించుకోవాలని ఫిర్యాదు చేసిన మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతేకాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. మహిళల పట్ల అవహేళనగా మాట్లాడిన వేధించిన రోడ్లపై వెళ్లేటప్పుడు ఉద్దేశపూర్వ సైబర్ క్రైమ్స్ డయల్ 100 ప్రాముఖ్యత మొదలకు వాటి గురించి వివరించారు. నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య వెంకట్ స్వామి పద్మావతి కానిస్టేబుళ్లు వెంకట్ నాయక్ గోపాల్ ఉన్నారు.




దివంగత నేత పి. జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా ఖైరతాబాద్ సర్కిల్‌లోని ఆ మహనీయుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివాలయం వద్ద బెంచీలు ఏర్పాటు

**కల్వకుర్తి, జనవరి 12(అక్షరగళం):** కల్వకుర్తి పట్టణంలోని ఝాన్సీ లక్ష్మీబాయి రోడ్డులో ఉన్న శివాలయం వద్ద సోమవారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం కోసం బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.






ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి " సెలబ్రేట్ ది స్కై "(ఈ నెల 13 నుంచి 18 వరకు) ఆహ్వానాన్ని అందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు.




## కల్వకుర్తి మున్సిపాలిటీ 22 వార్డుల తుది ఓటర్ జాబితాను విడుదల చేసిన మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ షేక్

**కల్వకుర్తి, జనవరి 12(అక్షరగళం):** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వాల ఆదేశాల మేరకు త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించిన అంశాలపై కసరత్తు చేసి మున్సిపాలిటీలోని 22 వార్డుల తుది ఓటర్ జాబితాను మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ షేక్ సోమవారం మున్సిపల్ అధికారులు సిబ్బందితో మున్సిపాలిటీ ఆవరణలో ఓటర్ జాబితాను అధికారికంగా విడుదల చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రచురించిన ఫోటో ఎలక్ట్రోరల్ రోల్స్ ను మున్సిపల్ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో ఆయా వార్డుల ఓటర్లు పరిశీలన కోసం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఓటర్లు తమ పేరు వివరాలను మరోసారి ధ్రువీకరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వి ఎల్ పి రాజకుమారి నోరీ సంబంధిత వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



తెలుగు దిన పత్రిక https://aksharagalam.com

అక్షరగళం

నిజం..నిర్భయంగా

గ్రేటర్ -హైదరాబాద్


# సంక్రాంతి సంబురాలకు హాజరు కావాలని సీఎంకు ఆహ్వానం



**అక్షరగళం, హైదరాబాద్:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో జరిగే సంక్రాంతి సంబురాలకు హాజరు కావాలని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌లు కలిసి సంక్రాంతి సంబురాలకు హజరు కావాలని ఆహ్వానించారు.




ఈ నెల 10వ తేదీన క్వారీ పూడుస్తున్న దృశ్యం




నిన్న రాత్రి కూడా క్వారీ పూడ్చివేతున్న దృశ్యం

# క్వారీ పూడ్చు.. కబ్జా పెట్టు...

- అర్ధరాత్రి క్వారీ పూడ్చివేత......
- గత వారం రోజులుగా జోరుగా పూడ్చివేతలు.
- తాజాగా కుత్బుల్లాపూర్ గాజుల రామారంలో 307లో ప్రభుత్వ భూమి మూడు ఎకరాల కబ్జాకు స్కెచ్...
- కూతవేటు దూరంలో తహశిల్దార్ కార్యాలయం....
- ఇరవై నాలుగు గంటలు హైడ్రా నిఘా ఉంటుందని హైడ్రా బింకాలు....
- కబ్జాదారులు మాత్రం దర్జాగా కబ్జాలు......
- ఎల్లమ్మ బండకు చెందిన ఓ ప్రముఖ కబ్జాదారుడు, అతని ఇద్దరు అనుచరులు కలిసి రాత్రి పూట పూడ్చివేతలు....
- పగలు ఏమి తెలియనట్టు నటన.....
- గాజుల రామారంలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 307లో దర్జాగా క్వారీల పూడ్చివేతలు, కబ్జాలు...
- రెవెన్యూ, హైడ్రా అధికారుల వెన్నుదన్నులతోనే పూడ్చివేతలా....?



గాజులరామారంలోని ప్రభుత్వ సర్వే నంబర్ 307లో గాలి పోచమ్మ బస్తి పక్కన ఉన్న క్వారీ పూడ్చుస్తున్న దృశ్యాలు



**“ కుత్బుల్లాపూర్ అంటేనే ‘కబ్జాలపూర్’గా పేరు మారిపోయింది. అతి త్వరగా కోటీశ్వరుడు కావాలంటే కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తే చాలు అనుకునే రేంజ్‌కి కుత్బుల్లాపూర్ మారిపోయింది. ముఖ్యంగా గాజుల రామారం లోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాదారుల పట్ల కామధేనువులు అయ్యాయి. ఎంత కబ్జా చేసినా తరగని ప్రభుత్వ భూములు ఉన్నాయి మరి.. అందుకే కబ్జాలకు కేరాఫ్‌గా మారింది కుత్బుల్లాపూర్‌లోని గాజుల రామారం. హైడ్రాను ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను ఇంచు కూడా కబ్జా కాకుండా చూస్తామని సీఎం, ప్రభుత్వ భూమిని చెరపడితే కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెబుతున్నా... వారి మాటలను కబ్జాదారులు లెక్క కూడాచేయడం లేదు సరికదా రెవిన్యూ అధికారులు, హైడ్రా అధికారుల అండదండలతోనే పూడ్చివేతలు రాత్రి పూట నిరంతరాయంగా సాగుతున్నాయని ఇది బహిరంగా రహస్యమేనని అంటున్నారు స్థానికులు. ఇక చదునుగా ఉన్న ప్రభుత్వ భూమి పూర్తిగా కబ్జా చేశారు. ఇక మిగిలిన క్వారీలను కూడా వదలడం లేదు కబ్జాదారులు.. ఇలాగే ఉంటే ఇంకో ఆరు నెలలలో అవి కూడా వదలరు సదరు కబ్జాదారులు.. ”**



కుత్బుల్లాపూర్ తహసిల్దార్ కార్యాలయం

**అక్షరగళం,కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ లో కబ్జాల పర్వం ఆగడం లేదు. కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలోని ప్రభుత్వ సర్వే నంబర్ 307 లో ని చదునుగా ఉన్న భూమిని ముందుగా మింగేశారు.అయిన వారి కబ్జాదాహం తీరలేదు. అక్రమ సంపాదనపై ఆశచావలేదు. దీంతో ఇదివరకే దాదాపు నాలుగు ఎకరాల వరకు చదునుగా ఉన్న భూమిని ప్లాట్లుగా చేసి అమ్ముకుని కోట్లు సంపాదించారా కబ్జాదారులు .ఇప్పుడు దాని పక్కనే ఉన్న క్వారీ మీద పడింది వారి కన్ను. గత వారం రోజులుగా రాత్రి పూట వందలాడి టిప్పర్ల తో క్వారీని పూడ్చివేస్తున్నారు. ఇదంతా రాత్రి పూట మాత్రమే చేస్తారా కబ్జదారులు. వారికి ఇది వెన్నతో పెట్టిన విధ్య అని స్థానికులు అంటున్నారు. వివరాల్లోకి వెళితే... కుత్బుల్లాపూర్ మండలం ,గాజుల రామారం గ్రామంలోని ప్రభుత్వ సర్వే నంబర్ 307 లో గాలి

> **ఈరోజు టిప్పర్లు పోకుండా**
>
> ## రోడ్డు తవ్వుతాం...
>
> క్వారీని పాడుస్తున్న విషయమై ఆర్ఐ కలీంను వివరణ అడగగా.....టిప్పర్లు రాకుండా ఈరోజు రోడ్లను తవ్వుతాము. టిప్పర్లు రాకుండా చూస్తాం అని అన్నారు. మరి మరి నిన్న మొన్న కూర్చున్న మట్టి సంగతి ఏంటి అని అడగ్గా ఏం మాట్లాడలేదు. అంత హైడ్రా అధికారులకు ఇచ్చేసామని వాళ్ళు చూసుకుంటారని అన్నాడు.
>
> \- ఆర్ ఐ కలీం, కుత్బుల్లాపూర్ మండలం

పోచమ్మ బస్తీనీ అనుకుని దాదాపు మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న క్వారీని కూకట్ పల్లి ఎల్లమ్మబండకు చెందిన ఓ ప్రముఖ కబ్జాదారుడు అతని ఇద్దరు అనుచరులు గత వారం రోజులుగా రాత్రి పూట యధేచ్చగా పూడ్చివేస్తున్నారు. వందలాది టిప్పర్ల మట్టితో క్వారీని నింపేస్తూ వెంటే జేసిబిలతో చదును చేస్తూ తెల్లారేసరికి గప్ చుప్ గా ఉంటున్నారు.మళ్లీ రాత్రి కాగానే పూడ్చివేతలు యధావిధిగా సాగుతున్నాయి. వారం రోజుల్లోనే దాదాపు ఎకరంన్నర క్వారీని పూడ్చివేశారు.

### కబ్జాలు పెట్టడంతో నేర్పరి ప్రధాన సూత్రధారి....

సదరు కబ్జాదారులు చాలా తెలివిగా క్వారీని పూడ్చుతున్నారు. అందరూ పడుకున్న తర్వాత వారి పూడ్చివేత కార్యక్రమం ఉంటుంది. ఎల్లమ్మబండకు ప్రముఖ కబ్జాదారులు దీనికి సూత్రధారి తెరవెనుక మొత్తం తతంగం నడిపేది అతనే ,రెవెన్యూ,హైడ్రా అధికారులను,మిగతా శాఖల అధికారులను మిగతా అధికార వ్యవస్థను లంచాలతో గుప్పట పెట్టుకుని మేనేజ్ చేస్తాడని ,గతంలో కూడ ఎల్లమ్మబండ దత్తాత్రేయ నగర్ లో ఇలాగే చేశాడని, అతనికి ఎవరిని ఎలా మేనేజ్ చేయాలో బాగా తెలుసని ,కబ్జాలు పెట్టడంలో అతను చాలా నేర్పరి అని అతని పేరుంది అని సమాచారం. ఇక అతని అనుచరులు ఇద్దరు ముందుండి వారి నాయకుడి పధకాన్నిఅమలు చేస్తారు.

### రాత్రిపూట వాళ్లు పూడ్చుతారు.... పొద్దంతా మహిళలను కాపాలాగా ఉంచుతారు... .ఎవరైనా వస్తే వారిపైకి వారిని ఉసిగొల్పుతారు....

ఇప్పటికూ దాదాపు నాలుగు ఎకరాలు కబ్జాచేసిన కబ్జాదారుల కన్ను ఇప్పుడు క్వారీపై పడింది. రాత్రంతా పూడ్చి వేసి పోద్దున ఏమి తెలియని వాళ్లళా నటిస్తారు. మహిళలను అక్కడా కాపాలాగా పెడతాడరు. విలేఖరులు గాని ,ఇంకేవరైనా పూడ్చివేతల వైపు వస్తే వాళ్లను వారిపైకి ఉసిగొల్పుతారు.వారితో వారిపై కేసులు పెట్టిస్తారు. వారి కబ్జాలు నిరాటంకంగా సాగేలా చూసుకుంటారు.వీరు ముగ్గురు ఇప్పటికే దాదాపు రెండు వందల ప్లాట్లు అమ్ముకున్నారని సమాచారం.ఒక్కో ప్లాటుకు దాదాపు 15 లక్షల రూపాయలకు అమ్మారు. దాదాపు 30 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని అమ్ముకుని భారీగా సంపాదించారని సమాచారం. అక్రమంగా సంపాదించడానికి అలవాటు పడ్డ ముగ్గురు కబ్జాదారులు ఇప్పుడు ఇంకో వంద కోట్ల విలువైన క్వారీ భూమికి ఎసరు పెట్టి పూడ్చివేస్తున్నారు.

### తహశిల్దార్ కార్యాలయానికి 500 మీటర్ల దూరంలోనే క్వారీ పూడ్చివేత,కబ్జాలు........

సదరు కబ్జాదారులు పూడుస్తున్న ప్రభుత్వ సర్వే నంబర్ 307 లో ఉన్న భూమి కుత్బుల్లాపూర్ తహశిల్దార్ కార్యాలయానికి కేవలం ఐదు వందల మీటర్ల దూరంలో ఉంది. అంటే అక్కడ ఏం జరిగినా అధికారులకు తెలసే అవకాశం ఉంది. మరీ రెవెన్యూ అధికారులకు తెలియకుండా జరుగుతుందా అనేది ఇక్కడ ప్రశ్నార్ధకం. రెవెన్యూ అధికారుల అండదండలతోనే కబ్జాలు జరుగుతున్నాయనేది బహిరంగ నగ్న సత్యం.

### రెవెన్యూ,హైడ్రా అధికారుల ఆండతోనే పూడ్చివేతలా.....?

క్వారీ పూడ్చివేత , కబ్జా లకు కుత్బుల్లాపూర్ తహశిల్దార్ కార్యాలయంలో గత రెండు సంవత్సారాలుగా ఆర్ ఐ గా పనిచేస్తున్న ఒ అధికారి ప్రధాన పాత్ర పోషిస్తూ కబ్జాదారులకు తన పూర్తి సహాయకారాలు అందిస్తున్నాడని సమాచారం. అలాగే ఇరవై నాలుగు గంట?లు ప్రభుత్వ భూములు ,చెరువులు కబ్జాకాకుండా కాపాలగా ఉంటామని చెపుతున్నా హైడ్రా వాహనం మహాదేవపురం కాలనీ గాజుల రామారం సర్కిల్ కార్యాలయం వద్దే ఉంటుంది. పూడ్చివేస్తున్న 307 లోని క్వారీ వారికి కేవలం కిలోమీటరున్నర దూరంలో ఉంటుంది , మరీ వారికి కూడా పూడ్చివేత విషయం తెలియదనుకోవాలా లేకా హైడ్రా అధికారులు కూడా కబ్జాదారులతో కుమ్మక్కు అయ్యారా అనేది ప్రశ్నార్ధకంగా మారింది. నిరంతరం నిఘా ఉంచే హైడ్రా అధికారుల అండ ,దండా లేకుండా రాత్రి పూట పూడ్చివేతలు అసాధ్యం అని అంటున్నారు స్థానికులు.





గాజులరామారంలోని ప్రభుత్వ సర్వే నంబర్ 307లో గాలి పోచమ్మ బస్తి పక్కన ఉన్న క్వారీ పూడ్చుస్తున్న దృశ్యాలు



### హైడ్రా అంటే ఒక నమ్మకం....

హైడ్రా అంటే ఒక నమ్మకం అని వారే గనుక కబ్జాదారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూముల కబ్జాలకు సహకరిస్తే అంత కన్నా దౌర్భాగ్యం ఇంకోటి ఉందని ,ప్రజలు నమ్మకం వమ్ము అవుతందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు హైడ్రా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# స్వామి వివేకానంద భారత యువతకు మార్గదర్శకులు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**అక్షరగళం, కూకట్‌పల్లి:** స్వామి వివేకానంద్ భారత యువతకు మార్గదర్శకులని, వారి ఆలోచనలు, తత్వం, దేశభక్తి భావనలు నేటి తరానికి అత్యంత ప్రేరణనిచ్చేవని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని కూకట్‌పల్లి కెపిహెచ్బి రోడ్ నంబర్?1 , సృజన ఫోరమ్ మాల్ వద్ద వేణుగోపాల్, ప్రీతం రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి, చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత విద్య, క్రమశిక్షణ, స్వావలంబన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితేనే దేశం సుస్థిరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. “లేచి నిలబడి లక్ష్యాన్ని సాధించే వరకు ఆగవద్దు” అనే స్వామి వివేకానందుల సందేశం ప్రతి ఒక్కరి జీవితానికి ఆదర్శప్రాయమని తెలిపారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన మహానుభావుడు స్వామి వివేకానందులని, ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందన్నారు.

యువత మత్తు పదార్థాలకు, తప్పుదారులకు దూరంగా ఉండి దేశ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వివేకానందుల జయంతిని ఘనంగా నిర్వహించారు.



# ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధికి కృషి చేస్తా

**యాచారం, అక్షరగళం:** ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని కుర్మిద్ద గ్రామ సర్పంచ్ శ్రీవిద్య శ్రీరాములు అన్నారు. సోమవారం గ్రామంలో 5, 7 వార్డులలో సీసీ రోడ్డు పనులను ఉపసర్పంచ్ అనేమోని రవీందర్ తో కలసి ప్రారంభించారు. దశలవారీగా అభివృద్ధి పనులను చేపట్టి ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్, వార్డు సభ్యుడు మద్ది సురేష్, నీలం శంకరయ్య, సూరిగి అశోక్ తదితరులున్నారు.

# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**అక్షరగళం, శేరిలింగంపల్లి:** కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో కార్పొరేటర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి కేక్ కట్ చేసి ప్రియాంక గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, సౌందర్య, మంజుల, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ ఆశయాలు యువతకు ఆదర్శం

- ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్


**అక్షర గళం, శేరిలింగంపల్లి:** దివంగత మాజీ మంత్రి, కార్మిక నాయకుడు స్వర్గీయ పి.జనార్దన్ రెడ్డి ఆశయాలు యువతకు ఆదర్శం అని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. దివంగత మాజీ మంత్రి, కార్మిక నాయకుడు స్వర్గీయ పి.జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో గల పీజేఆర్ విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ



సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఖైరతాబాద్ నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఆయన చేసిన సేవలు, అభివృద్ధి పనులు మరువలేనివని గుర్తు చేశారు. పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత పీజేఆర్ దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సమ్మారెడ్డి, పట్వారీ శశిధర్, జి.రవి, భాస్కర్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా, గోపాల్, మల్లేష్, నాగయ్య, బాల స్వామి, అగ్ర వాసు, యాదగిరి, సుధాకర్, మహేష్, వెంకట్, రవీందర్, మల్లయ్య, సత్తయ్య, బొర్రా నాగేశ్వర్ రావు, బాబ్జి, నారాయణ, క్యాటరింగ్ వాసు, జోహార్ సింగ్, నాగేష్, మహేష్, మోహన్, పుట్టం దేవి, మహిళలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.







# మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం

## కుర్మిద్ద సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు

## ఘనంగా కేపీఎల్ సిజన్ - 07 ప్రారంభం

**యాచారం, అక్షరగళం:** మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని కుర్మిద్ద గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని గ్రామంలో నిర్వహించిన కుర్మిద్ద ప్రీమియర్ లీగ్ సీజన్ - 07 ను ఉపసర్పంచ్ అనేమోని రవీందర్, మాజీ ఉపసర్పంచ్ గోపలి జోసెఫ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలు స్నేహాభావాన్ని పెంపోందిస్తాయన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలని సూచించారు. ముఖ్యంగా క్రీడా మైదానం ఏర్పాట్లకు కృషి చేసిన వారందరిని అభినందించారు. మైదానంలో మంచినీటి సౌకర్యం,



టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్లకు టీషర్ట్, ట్రాక్లు, క్యాపులు అందించిన స్పాన్సర్లను ఘనంగా సత్కరించారు. ఈ టోర్నమెంట్ మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు, కెప్టెన్‌లు, క్రీడాకారులు తదితరులున్నారు.

# వివేకానంద జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి : ఆకుల సతీష్

**అక్షరగళం, నిజాంపేట్:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రగతి నగర్ మోర్ సూపర్ మార్కెట్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని వివేకానందుని జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

స్వామి వివేకానంద సనాతన హిందూ ధర్మం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడని అన్నారు. ముఖ్యంగా అమెరికాలోని చికాగోలో ఇచ్చిన చారిత్రక ఉపన్యాసం ద్వారా భారతదేశ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రపంచవ్యాప్తంగా గౌరవం తీసుకువచ్చారని గుర్తు చేశారు.

యువతే దేశ భవిష్యత్తు అని, దేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వివేకానందుడు తన ఉపన్యాసాలు, రచనల ద్వారా యువతలో ధైర్యం, క్రమశిక్షణ, నీతి, నిజాయితీ, దేశభక్తి వంటి విలువలను నాటారని అన్నారు. అందుకే జనవరి 12ను దేశవ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం యువతకు గొప్ప ప్రేరణగా నిలుస్తోందని తెలిపారు. నేటి యువత తప్పుదారి పడకుండా ఉండాలంటే స్వామి వివేకానంద బోధనలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆకుల సతీష్ సూచించారు. అలాగే ప్రగతి నగర్ మోర్ సూపర్ మార్కెట్ సెంటర్‌లో త్వరలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, ఎల్ల స్వామి, మురళి, కృష్ణ, పండు తదితరులు పాల్గొన్నారు.




ప్రగతి నగర్‌లో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆకుల సతీష్ బృందం

# జగద్గిరిగుట్టలో జాతీయ యువజన దినోత్సవం, ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**అక్షరగళం, జగద్గిరిగుట్ట:** జాతీయ యువజన దినోత్సవం మరియు ఏఐసీసీ నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ మాజీ జనరల్ సెక్రటరీ పంతుల సాయికుమార్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

యువతే దేశానికి అసలైన శక్తి అని పేర్కొంటూ, యువత దేశ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని సాయి కుమార్ పిలుపునిచ్చారు. సేవాభావం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో ముందుకు సాగితే యువతే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దగలదని తెలిపారు.

అలాగే ప్రియాంక గాంధీ ధైర్యం, సేవాభావం, ప్రజల పట్ల నిబద్ధత యువతకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. సామాజిక సేవ, ప్రజాస్వామ్య విలువలను కాపాడే దిశగా యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంకర్, అశోక్, రఘు, మల్లేష్, విక్రాంత్, సుదేశ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్టలో సహచరులతో కేక్ కట్ చేస్తున్న సాయికుమార్ పంతుల



# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని కలిసిన టియూడబ్ల్యూజే హెచ్-143 నూతన కమిటీ

**అక్షర గళం, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ టియూడబ్ల్యూజే హెచ్-143 నూతన కమిటీ వారు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని కుత్బుల్లాపూర్ టియూడబ్ల్యూజే హెచ్-143 నూతన కార్యవర్గం షాపూర్ నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపుర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఆయన అభినందనలు తెలిపారు.

అనంతరం ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను స్థానిక జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర నాయకులు శివాజీ, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యుజే హెచ్ 143 నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు సింగి రెడ్డి కృష్ణరెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, జాయింట్ సెక్రటరీ ఎర్రం గుప్తా, కార్యవర్గ సభ్యులు పి శివ, ఎన్ శివ, రవీందర్, ప్రసాద్ గుప్తా, కె ప్రసాద్ తదితర జర్నలిస్టు పాల్గొన్నారు.

# 13న మాదాపూర్లోని శిల్పరామంలో స్వర నర్తనం

**అక్షరగళం, మాదాపూర్:** మాదాపూర్లోని శిల్పరామంలో శిల్పారామం మాదాపూర్ బృందం “స్వర నర్తనం”, 14న జనవరి రోజున బోగి పండుగ పురస్కరించుకొని పదకొండు సంవత్సలులోపు చిన్న పిల్లలకి “బోగి పళ్ళ “ ఉత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఆసక్తి గల వారు పిల్లలను తీసుకొచ్చి బోగి పళ్ళ ఉత్సవం లో పాల్గొనవచ్చు. తాడేపల్లి సుబ్బలక్ష్మి బృందం భోగి , సంక్రాంతి పాటలు ఆలపిస్తారు, రేణుక ప్రభాకర్ బృందం “గోదా కళ్యాణం” నృత్య రూపకం, “పాతాళ భైరవి” సురభి నాటకం, 15న జనవరి రోజున కుమారి ఆశ్రిత షిండే బృందం “గోదా కళ్యాణం” శ్రీ ఒగ్గు ప్రవీణ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన, 16వ జనవరి రోజున గౌతమీ బృందం “గోదా కళ్యాణం” నృత్య రూపకం ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగాయని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆస్ట్రేలియా నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి సిమ్రాన్ నాగరాజ నృత్య ప్రదర్శన బెంగళూరు నుండి విచ్చేసిన విద్వాన్ డాక్టర్ సాగర్ బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాం జలి, నారాయణతేయ్ నమో నమో, బ్రహ్మమొక్కటే, శ్రీరామ నీ నామ, వేంకటాచల నిలయే, తిరుప్పావై, మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.



# స్వామి వివేకానంద ఆదర్శాలు, బోధనలను ముందుకు తీసుకువెళ్దాం

**- బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామ్ చందర్ రావు**

హైదరాబాద్, అక్షరగళం:
స్వామి వివేకానంద 164వ జయంతి సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నారప రాజు రాంచందర్ రావు సికింద్రాబాద్‌లో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించి, నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద 164వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రజలకు బీజేపీ తెలంగాణ




తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు.

స్వామి వివేకానంద జయంతిని దేశవ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా అన్ని వర్గాల యువత స్వామి వివేకానందకు నివాళులు అర్పించి, ఆయన ఆదర్శాలు, బోధనలను ముందుకు తీసుకెళ్లేందుకు సంకల్పం తీసుకోవాలి.

164 సంవత్సరాలు గడిచినా స్వామి వివేకానంద బోధనలు నేటికీ అనుసరణీయమే. వారి ప్రసంగాలు, ఆదర్శాలు, చైతన్యం, సద్గుణాలు ఇప్పటికీ జాతీయ అవగాహన పట్ల ప్రేరణనిస్తునే ఉన్నాయి. యుద్ధాలు, సంఘర్షణలు, అస్థిరతతో నిండిన నేటి ప్రపంచంలో వివేకానంద బోధించిన శాంతి, ప్రపంచ సామరస్యం సందేశం మరింత అవసరం. ప్రపంచ అశాంతికి శాశ్వత పరిష్కారం శాంతియే, ఆ మార్గాన్ని స్వామి వివేకానంద స్పష్టంగా చూపించారు. కమ్యూనిజం వంటి సిద్ధాంతాలు ప్రపంచవ్యాప్తంగా పతనమయ్యాయి. అయితే ఆధ్యాత్మిక శక్తి, సామరస్యం, సార్వత్రిక సోదరభావంపై ఆధారపడిన స్వామి వివేకానంద తత్వం మాత్రం నేటికీ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తోంది. స్వామిజీ సిద్ధాంతం నిజమైన ప్రపంచ శాంతి, మానవ గౌరవాన్ని ప్రతిపాదించేదిగా ఉంది.

ముఖ్యంగా యువత స్వామి వివేకానంద చూపిన మార్గంలో నడవాలి. వారి ఆదర్శాలను వ్యక్తిగత, ప్రజాజీవితాల్లో అనుసరించాలి. "లేచి నిలబడండి, మేల్కొనండి, గమ్యం చేరేవరకు ఆగకండి" అనే వివేకానంద ప్రసిద్ధ నినాదం నేటి యువతకు మార్గదర్శక సూత్రంగా ఉండాలి.

వివేకానంద బోధనలను అనుసరించడం ద్వారా వికసిత్ భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కార్యక్రమం జరిగిన ప్రదేశానికి చారిత్రక ప్రాధాన్యత ఉంది. అమెరికా వెళ్లి చికాగోలో జరిగిన ప్రపంచ మతాల పార్లమెంట్‌లో చారిత్రక ప్రసంగం చేయడానికి ముందు స్వామి వివేకానంద ఈ ప్రాంతంలోనే ఒక రాత్రి బస చేశారు. మహబూబ్ కాలేజీలో ప్రసంగం అనంతరం, ఈ వీధిలోని ఒక భక్తుని నివాసంలో స్వామిజీ విశ్రాంతి తీసుకున్నారు. అందువల్ల ఈ ప్రాంతానికి అపారమైన చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉంది.

స్వామి వివేకానంద జీవితం, సందేశం నేటికీ దేశానికి నిరంతరం ప్రేరణ ఇస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా యువత ధైర్యం, సేవ, ఐక్యత, ఆధ్యాత్మిక శక్తి వంటి స్వామిజీ విలువలను తమ జీవితాల్లో అలవరుచుకోవాలి.

# బ్రాండ్ అంబాసిడర్ జస్ప్రీత్ బుమ్రా సమక్షంలో శ్రీ టీఎంటీ 'రైజ్ అప్ డీలర్స్ మీట్ 2026

హైదరాబాద్, అక్షరగళం:
దక్షిణ భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న విశ్వసనీయ టీఎంటీ స్టీల్ బ్రాండ్ శ్రీ టీఎంటీ తన ప్రధాన డీలర్ ఎంగేజ్‌మెంట్ కార్యక్రమమైన 'రైజ్ అప్ డీలర్స్ మీట్ 2026 – టుగెదర్ టు ది టాప్' ను హైదరాబాద్ హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో ఘనంగా నిర్వహించింది.

ఈ కార్యక్రమానికి శ్రీ టీఎంటీ బ్రాండ్ అంబాసిడర్, భారత క్రికెట్ స్టార్ జస్ప్రీత్ బుమ్రా హాజరుకావడం విశేషంగా నిలిచింది. ఆయన డీలర్లతో మాట్లాడి, శ్రీ టీఎంటీ బ్రాండ్ ప్రతిబింబించే బలం, స్థిరత్వం, పనితీరును ప్రశంసించారు. ఈ సమావేశంలో శ్రీ టీఎంటీకు అనుబంధంగా ఉన్న డీలర్లు, వ్యాపార భాగస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని, భవిష్యత్ వృద్ధి ప్రణాళికలపై చర్చించారు.




సమావేశంలో మాట్లాడిన మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ గోయంకా, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో స్టీల్ ప్రాధాన్యతను వివరించారు. "స్టీల్ అనేది అభివృద్ధికి పునాది. శ్రీ టీఎంటీలో మేం ఎప్పుడూ నాణ్యత, బలం, విశ్వసనీయతపై రాజీ పడలేదు. మా 5-స్టార్ రేటింగ్, గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్, ప్రభుత్వ అనుమతులు మార్కెట్‌లో మాపై ఉన్న నమ్మకానికి నిదర్శనం. డీలర్లతో కలిసి మరిన్ని ప్రమాణాలను నెలకొల్పడమే మా లక్ష్యం," అని ఆయన అన్నారు. పనితీరు బలానికి ప్రతీకగా జస్ప్రీత్ బుమ్రా, శ్రీ టీఎంటీ బ్రాండ్ విలువలు తన ఆటలోని క్రమశిక్షణ, స్థిరత్వంతో సరిపోతాయని తెలిపారు. ఆయన హాజరు డీలర్లలో మరింత ఉత్సాహాన్ని నింపింది.

**ఆవిష్కరణలు - డీలర్ కేంద్రిత వృద్ధి**

5-స్టార్ రేటెడ్ టీఎంటీ బార్లు, గ్రీన్‌ప్రో సర్టిఫైడ్ తయారీ విధానం, తెలంగాణ ప్రభుత్వ ప్రజా రంగ ప్రాజెక్టులకు సరఫరా అనుమతితో శ్రీ టీఎంటీ స్టీల్ రంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించింది. శ్రీ టీఎంటీ ప్రవేశపెట్టిన 3X రిబ్‌డ్ టీఎంటీ బార్లు కాంక్రీట్‌తో బలమైన అనుసంధానం, అధిక బలం, భద్రత కారణంగా మార్కెట్‌లో మంచి ఆదరణ పొందుతున్నాయి.

ఈ సందర్భంగా డైరెక్టర్ నీరజ్ గోయంకా మాట్లాడుతూ "ఆవిష్కరణలు, డీలర్లతో బలమైన సంబంధాలే మా విజయానికి పునాది. 3బీ రిబ్‌డ్ టీఎంటీ బార్లకు మార్కెట్‌లో మంచి స్పందన లభిస్తోంది. ఈ సమావేశం ద్వారా అందరం కలిసి 'టుగెదర్ టు ది టాప్' లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం," అన్నారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ సిద్ధార్థ్ గోయంకా, సీఈఓ కరణ్ గోయంకా, తదితరులు హాజరయ్యారు.







# యోగతో ఏకాగ్రత, సమతుల్యత, క్రమశిక్షణ పెరుగుతుంది

**బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామ్ చందర్ రావు**

హైదరాబాద్, అక్షరగళం:
జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నాచారం లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన అస్మిత యోగాసన జోనల్ లీగ్ 2025-26 (ఖేలో ఇండియా), సౌత్ జోన్ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామ్ చందర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ఎన్.రామ్ చందర్‌రావు మాట్లాడుతూ యువ క్రీడాకారులు ప్రదర్శించిన ఉత్సాహం, క్రమశిక్షణ ఎంతో ప్రేరణాత్మకంగా ఉంది. యోగాసనాల ద్వారా పిల్లలు శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా, ఏకాగ్రత, సమతుల్యత, క్రమశిక్షణ, మానసిక బలం వంటి లక్షణాలను కూడా అలవర్చుకుంటున్నారు. ఇవి వ్యక్తిత్వ నిర్మాణానికి మరియు జాతి నిర్మాణానికి అత్యంత అవసరం. ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా అస్మిత యోగాసన వంటి కార్యక్రమాలు, భారతదేశపు ప్రాచీన ఆరోగ్య సంప్రదాయాలను ఆధునిక క్రీడా ప్రతిభతో సమన్వయం చేయడం వంటివి యువత సాధికారత పట్ల మోదీ ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో యోగాకు అత్యున్నత ప్రాధాన్యం లభించింది. మోదీ ప్రభుత్వ నిరంతర ప్రయత్నాల ఫలితంగానే జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకొంటున్నారు. ఫలితంగా భారతదేశపు ప్రాచీన వారసత్వానికి గ్లోబల్ గుర్తింపు లభించింది.

యోగాను, క్రీడలను జీవన విధానంగా స్వీకరించి, ఆరోగ్యవంతమైన, బలమైన భారత్ నిర్మాణానికి యువత తమ వంతు సహకారం అందించాలి. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువత స్వామి వివేకానంద జీవితం, బోధనలను చదివాలి, వాటిని ఆచరించాలి.

శారీరక దృఢత్వానికి వివేకానంద ఎంతో ప్రాముఖ్యతనిచ్చారు. గీత పఠనం కన్నా ఫుట్‌బాల్ ఆడటంలోనే దేవుడికి మరింత దగ్గర అవుతామని స్వామీజీ చెప్పారు. ఇది శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆధ్యాత్మిక వికాసం మధ్య ఉన్న లోతైన అనుబంధాన్ని సూచిస్తుంది.




# తెలంగాణ జైళ్ల శాఖలో సమగ్ర సంస్కరణలు

**- డిజిటల్, పునరావాసంలో గణనీయమైన పురోగతి**

**- డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్**

హైదరాబాద్, అక్షరగళం:
తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖలో 2025 సంవత్సరంలో గణనీయమైన సంస్కరణలు, సాంకేతిక పురోగతి, ఖైదీల పునరావాసం, సిబ్బంది సంక్షేమంలో స్పష్టమైన మార్పులు చోటు చేసుకున్నాయని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ డాక్టర్ సౌమ్య మిశ్రా తెలిపారు. తెలంగాణ జైళ్ల శాఖ వార్షిక నివేదిక వివరాలను సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెల్లడించారు. 2025లో మొత్తం జైలు ప్రవేశాలు 11.8 శాతం పెరిగాయని ఆమె పేర్కొన్నారు.




ముఖ్యంగా సైబర్ నేరాలు(135.6%), మద్యం తాగి వాహనం నడిపిన కేసులు (152%) అత్యధికంగా పెరిగినట్టు పేర్కొన్నారు. అయితే విదేశీ ఖైదీల సంఖ్య తగ్గడం గమనార్హమని, కోర్టు ఉత్పత్తిలో విప్లవాత్మక మార్పు చోటు చేసుకుందని, 2025లో 69.47 శాతం కేసులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించామని తెలిపారు. ఇది భద్రత, వ్యయం తగ్గింపుతో పాటు న్యాయప్రవేశాన్ని వేగవంతం చేసిందన్నారు.

లీగల్ ఎయిడ్ వ్యవస్థ బలోపేతం అయిందని, రాష్ట్ర వ్యాప్తంగా 155 లీగల్ ఎయిడ్ అడ్వకేట్లు, 47 పారా లీగల్ వాలంటీర్లు సేవలందిస్తున్నారని తెలిపారు. జైల్ అదాలత్‌ల ద్వారా 985 మంది ఖైదీలు విడుదలయ్యారని పేర్కొన్నారు. అలాగే పేద ఖైదీలకు బెయిల్ సహాయం పథకం అమలులో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని స్పష్టం చేశారు.

పునరావాసమే లక్ష్యంగా తెలంగాణ జైళ్ల శాఖ పనిచేస్తోందని, 2025లో 79 శాతం శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించామని తెలిపారు. జైలు పరిశ్రమల ద్వారా ఖైదీలు రూ.1.63 కోట్లకు పైగా వేతనాలు సంపాదించారని వివరించారు.

వడ్డీ లేని రుణాలు ఖైదీలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రంతెలంగాణ అని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా నివృత్తి డీ -అడిక్షన్ కేంద్రాలు, సెంటెన్స్ ప్లానింగ్ విధానం, వేస్ట్ టు వెల్త్, తేనెటీగల పెంపకం, పుష్పాల నుంచి అగరబత్తీల తయారీ వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు.

ఆరోగ్య సంరక్షణలో భాగంగా, ప్రతి ఖైదీకి తప్పనిసరి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, 2025లో 379 శస్త్ర చికిత్సలు, అనేక ప్రత్యేక చికిత్సలు, 13 మెడికల్ క్యాంపులు నిర్వహించామని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో 6,597 మంది ఖైదీలు పాల్గొన్నారన్నారు. సాంకేతిక ఆధునీకరణలో భాగంగా సీఐజేఎస్ 2.0 కింద రూ.2.5 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, ఐటీ సెల్ ఏర్పాటు, స్వాగతం పోర్టల్, జైళ్ల వెబ్‌సైట్, ఈ-ఆఫీస్, బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ అమలులోకి తెచ్చామని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధిలో సిద్ధిపేట జిల్లా జైలు, కొత్త బ్యారక్స్ పూర్తి, హై సెక్యూరిటీ జైలు మరియు నేషనల్ ప్రిజన్ అకాడమీ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్టు తెలిపారు. సిబ్బంది సంక్షేమానికి ఆరోగ్య బీమా, రుణాలు, జీతభత్యాల ప్యాకేజీలు, క్రీడా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ జైళ్ల శాఖకు ఖైదీల పునరావాసం, సమాజంలో తిరిగి కలపడంలో ఉత్తమ పనితీరుకు స్కోచ్ అవార్డు, అలాగే సెంట్రల్ ప్రిజన్ చెర్లపల్లి దేశంలోనే ఉత్తమ పరిశుభ్ర జైలుగా గోల్డ్ మెడల్ లభించిందని తెలిపారు. 7వ అఖిల భారత జైళ్ల డ్యూటీ మీట్‌లో తెలంగాణ అత్యధిక బంగారు పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకుని విజేతగా నిలిచిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారని గర్వంగా పేర్కొన్నారు.

"తెలంగాణ జైళ్ల శాఖ కేవలం కస్టడీకి పరిమితం కాకుండా, సంస్కరణలు, గౌరవం, సాంకేతికత, పునరావాసం అనే దిశగా ముందుకు సాగుతోంది" అని డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వై.రాజేష్ ఇన్స్పెక్టర్ జనరల్ జైళ్ళశాఖ, ఎన్ మురళి బాబు ఇన్స్పెక్టర్ జనరల్ జైళ్ళశాఖ, డిఐజి హైదరాబాద్ రేంజ్ డాక్టర్ డి.శ్రీనివాస్, డీఐజీ వరంగల్ రేంజ్ ఎం.సంపత్ లు పాల్గొన్నారు.

# గోదారిని ఏపీకి ఇచ్చేశారు...

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శ**

హైదరాబాద్, అక్షరగళం:
సంక్రాంతి కానుకగా గోదావరిని చంద్రబాబు నాయుడుకు అప్పగించారు. ముందు నుంచి అనుకున్నట్టే గోదావరిని ఆంధ్రప్రదేశ్ కు కట్టబెడుతున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కోర్టులకు లాయర్లు వెళ్తారు, మంత్రులు వెళ్లడం ఏంటి? బనకచర్ల ప్రాజెక్ట్ ఎక్కడ ఉందో మంత్రులకు తెలియదు.

శాసనసభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వరాని వాళ్ళు కోర్టుకు వెళ్తున్నారు. అపర మేధావులు ముఖ్యమంత్రి, మంత్రులు. చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. బలహీనమైన పిటిషన్ చెల్లదని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది.

రాజకీయ ప్రయోజనాల కోసమే గోదావరి, కృష్ణా జలాలను తాకట్టు పెడుతున్నారు. చంద్ర బాబు నాయుడు కనుసన్నల్లో దుర్మార్గం జరుగుతుంది. చంద్ర బాబు నాయుడుకు సమయం ఇచ్చేందుకు తప్పుడు పిటిషన్ సుప్రీంకోర్టులో వేశారు. అంగు ఆర్భాటంగా సుప్రింకోర్టుకు వెళ్లిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, బయటకు వచ్చే ముందు మొహం చూయించకుండా వెళ్ళిపోయాడు. అపెక్స్ కౌన్సిల్ చర్చ చెయ్యకుండా కోర్టుకు వేళా వెళ్తారు.

చంద్ర బాబు నాయుడు డైరెక్షన్ లో పిటిషన్, డ్రాఫ్ట్. చంద్ర బాబు నాయుడుకు చెవిలో చెప్తే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆపేశాడు అని రేవంత్ రెడ్డి చెప్పినప్పుడు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపమని ఎందుకు చెప్పలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఉత్తర కుమార్ రెడ్డి చేసేందుకే సుప్రీంకోర్టుకు రేవంత్ రెడ్డి పంపించాడు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ అనుమతిపై ఢిల్లీకి ఎందుకు పోవడం లేదు. కేసీఆర్ అనవసరంగా ఢిల్లీతో పంచాయతీ పెట్టుకున్నాడు అని రేవంత్ రెడ్డి కోతలు కోశాడు.

ఇప్పుడు చంద్ర బాబు నాయుడు అక్రమ ప్రాజెక్ట్ లను ఎందుకు ఆపడం లేదు. బీజేపీ నుంచి రక్షణ పొందడానికే ఈ చీకటి ఒప్పందం. కేసులను కాపాడుకుందుకు కృష్ణ, గోదావరి జలాలను అప్పజెప్పుతున్నారు. చంద్ర బాబు నాయుడు దయ దక్షణాల మీదనే ఈ ప్రభుత్వం బతుకుంది. సోయిలేని ముఖ్యమంత్రి, మంత్రులు ఉన్నారు. బనకచర్ల




ప్రాజెక్ట్ పై మొద్దు నిద్ర పోతున్న ప్రభుత్వాన్ని నిద్ర లేపాం. నిద్ర మత్తులో ఏదో ఏదో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడాడు.

లక్ష మందితో కేసీఆర్ గర్జన పెడితే సాగర్ మన ఆధీనంలో ఉంది అని ప్రకటన చేశారు. మోడీనీ చూస్తే ఈ ప్రభుత్వానికి లాగు తడుస్తుంది. కేసీఆర్ ఉన్నప్పుడు నీళ్లు ఎలా వచ్చాయో ప్రజలకు తెలుసు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకం ఏందో ప్రజలు చూస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు వాటాల పంచాయతీ, ఢిల్లీకి మూటలు పంపించడం సరిపోతుంది. పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకొని ఈ ప్రభుత్వం నడిపిస్తున్నారు. దొంగల చేతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.

తెలంగాణ ప్రజల్ని కాపాడుకునేందుకు కేసీఆర్ ఉన్నారు. తెలంగాణ హక్కులను కాపాడుతాం...

రేవంత్ రెడ్డికి ప్లాట్ల దందా తప్ప మరొకటి తెలియదు. ఏ శాఖలో ఏం జరుగుతుందో మంత్రులకు తెలియడం లేదు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో మున్సిపల్ కమిషనర్ భార్య ప్రసవం

- ◆ పండంటి పాపకు జన్మనిచ్చిన తల్లి
- ◆ అనుభవజ్ఞులైన గైనకాలజిస్టులు, వైద్య సిబ్బంది నేతృత్వంలో డెలివరీ విజయవంతం
- ◆ ప్రభుత్వ వైద్యంపై పెరుగుతున్న నమ్మకం..
- ◆ ఆదర్శంగా నిలిచిన కరీంనగర్ కమిషనర్ దంపతులు

కరీంనగర్, అక్షరగళం: ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వాసు పత్రులపై నమ్మకం రోజురోజుకు పెరుగుతోంది. ఐఏఎస్ అధికారులు వారి కుటుంబ సభ్యులు సాధారణ ప్రజలు అత్యుత్తమ సేవలను ప్రభుత్వాసుపత్రిలో పొందుతున్నారు. ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో సేవలందించడంతో రోజురోజుకు ప్రభుత్వ ఆస్పత్రి సేవలపై పాజిటివ్ దృక్పథం పెరిగిపోతున్నది.

ప్రైవేట్ ఆస్పత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రులకే ప్రాధాన్యమిస్తున్నారు. ఇందుకు విశేషం ఏమిటంటే కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ఐఏఎస్ అధికారి ప్రఫుల్ దేశాయ్ భార్య ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి మాత శిశు కేంద్రంలో పండంటి పాపకు జన్మనిచ్చింది. ప్రసవం కోసం ప్రభుత్వాస్పత్రిని ఆశ్రయించి, మున్సిపల్ కమిషనర్ దంపతులు ఆదర్శంగా నిలిచారు. వారిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి వైద్యాధికారులు సిబ్బంది అభినందించారు.



గర్భవతి అయిన మున్సిపల్ కమిషనర్ భార్యను కమిషనర్ ప్రఫులు దేశాయ్ ఆదివారం కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. ఉమ్మనీరు తగ్గడంతో ప్రభుత్వ ప్రధానాస్పత్రి మాత శిశు కేంద్రంలో చేర్పించారు. సోమవారం గైనకాలజిస్టుల పర్యవేక్షణలో ఆమెకు శస్త్రచికిత్స చేశారు. అనుభవజ్ఞులైన గైనకాలజిస్టు నిపుణులైన వైద్య బృందం నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో డెలివరీని విజయవంతంగా నిర్వహించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ భార్య పండంటి పాపకు జన్మనిచ్చింది.

తల్లీబిడ్డ ప్రస్తుతం క్షేమంగా ఉన్నారు. ప్రత్యేక వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. హెచ్ ఓ డి గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మజ గైనకాలజిస్టులు డాక్టర్ దీప సంగీత సుహాసిని పిల్లల వైద్య నిపుణులు వేణు మల్లికార్జున్ అనస్థీసియా హెచ్ వోడీ డాక్టర్ శంతన్, సంగీత నర్సింగ్ సూపరెండెంట్ సరిత పద్మశ్రీ రమ వైద్య సేవలు అందించారు.

కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి మాత్రం గర్భవతి అయిన తన భార్యను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ పరిణామం తెలంగాణ ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లోనే కాకుండా, ఉన్నతాధికారుల్లోనూ విశ్వాసం పెంచింది. ప్రభుత్వ వైద్య వ్యవస్థ బలోపేతానికి ఇది మరో సానుకూల సంకేతంగా నిలుస్తుంది. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న అపోహలు తొలగి సామాన్య ప్రజలు మరింత ధైర్యంగా వైద్య సేవలను వినియోగించుకునే అవకాశం ఉందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆస్పత్రి సూపరెండెంట్ వీరారెడ్డి ఆర్ఎంఓ నవీనా వైద్య అధికారులు, తదితరులు అభినందనలు తెలిపారు.

# నిఖిల్ స్వయంభుపై పెరుగుతున్న అంచనాలు



విడుదలకు సిద్ధంగా ఉన్న పాన్ ఇండియా చిత్రాలో 'స్వయంభు' ఒకటి. యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న ఈ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా,సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ సినిమాకు ఠాగూర్ మధు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కాగా ఈ చిత్రం ఫిబ్రవరి 13, 2026న ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. అయితే తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ అవుతుంది.పిరియాడికల్ మైథలాజికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఇంటర్వల్ సీక్వెన్స్ హైలైట్ కాబోతోందట. ఈ సీన్‌లో నిఖిల్ ఇతర ప్రధాన పాత్రల మధ్య వచ్చే యాక్షన్ విజువల్స్ చాలా వైల్డ్ గా, రా గా ఉంటాయని సమాచారం. ముఖ్యంగా ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో నిఖిల్ గెటప్, యుద్ధ సన్నివేశాల సెటప్ ప్రేక్షకులను థ్రిల్ కి గురిచేస్తాయని ఇన్సైడ్ టాక్. 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం, సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ ఈ సీన్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లనున్నాయట. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా, ఈ లేటెస్ట్ యాక్షన్ అప్‌డేట్ నిఖిల్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది.

# శోభితా ధూళిపాళ్ల... చీకటిలో!

శోభితా ధూళిపాళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'చీకటిలో'. అమెజాన్ ప్రైమ్ వేదికగా జనవరి 23 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. న్యూస్ ఛానల్‌లో యాంకర్ జాబ్ మానేసి సొంతంగా ఛానల్ పెట్టి స్నేహితుల హత్యల వెనక ఉన్న కారణాన్ని కనిపెట్టే సంధ్య పాత్రలో శోభిత కనిపించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో ట్యాగ్ చేసినందుకే హత్య చేశాడా.. అంటూ ఆసక్తికరమైన ప్రశ్నతో ముగించిన ఈ ట్రైలర్‌ను మీరూ చూసేయండి.



# కథ చిన్నదే అయినా..కథనం అద్భుతం

## ప్రేక్షకులను సరదా పట్టించిన మనశంకర వరప్రసాద్

సాధారణంగా చిరంజీవి సినిమా అంటే .ఓష్...దానికి తోడు ప్రత్యేక పాత్రలో వెంకటేశ్ తోడయ్యాడు. ఇంకేముందీ.. అంచనాలు అంబరాన్ని తాకాయి. విడుదలైన ప్రచార చిత్రాలన్నీ సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఇక హిట్ మిషిన్ అనిల్ రావిపూడి ఈ సినిమాకు దర్శకుడు కావడంతో విజయం తథ్యం అని జనాలంతా ఫిక్సయిపోయారు. ఇంతటి పాజిటివ్ వాతావరణం మధ్య ఎట్టకేలకు సోమవారం 'మన శంకర వరప్రసాద్‌గారు' సంక్రాంతికి వచ్చేశారు. కథలోకి వెళితే... కేంద్రమంత్రి శర్మ(శరత్ సక్సేనా)కు 'నిన్ను చంపేస్తున్నాం' అంటూ ఓ హంతకుల గ్యాంగ్ నుంచి బెదిరింపు కాల్ రావడం.. ఆయన దగ్గర పనిచేస్తున్న నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్‌వరప్రసాద్(చిరంజీవి) ఆ గ్యాంగ్‌ని తుదముట్టించడంతో కథ మొదలవుతుంది. శంకర్‌వరప్రసాద్‌ని శర్మ తన కుటుంబ సభ్యుడిగా చూసుకుంటూ ఉంటాడు. ఎప్పుడూ సరదాగా ఉండే శంకరప్రసాద్ మనసులో ఏదో బాధ ఉన్నదని గ్రహించిన శర్మ.. ఓ రోజు శంకరప్రసాద్‌ని కారణం అడగుతాడు. భార్యతో విడిపోవడం.. కన్నబిడ్డలకు దూరం కావడం.. ఇవే శంకర వరప్రసాద్ బాధకు కారణాలని శర్మకు అర్థమవుతుంది. అందుకే ఓ బోర్డింగ్ స్కూల్‌లో చదువుకుంటున్న పిల్లల్ని కలుసుకునే ఏర్పాటు చేస్తాడు శర్మ. ఆ స్కూల్‌లో పీఈటీగా జాయిన్ అయిన శంకర వరప్రసాద్.. తన పిల్లలకు ఎలా చేరువయ్యాడు? అసలు శంకరప్రసాద్ భార్యతో విడిపోవడానికి కారణం ఏంటి? చివరకు ఆ కుటుంబం ఎలా కలిసింది? అనే ప్రశ్నలకు సమాధానమే మిగతా కథకథగా చెప్పుకుంటే పెద్దగా కథేం కాదు. కానీ ఉన్న కథను క్యూట్‌గా.. ఎక్కడా అనవసరపు పాత్రలు కానీ, సన్నివేశాలు కానీ లేకుండా అర్థవంతంగా నడిపాడు దర్శకుడు అనిల్ రావిపూడి. సాధారణంగా ఇలాంటి కథలకు లాజిక్కులు వెతక్కూడదు. ఈ సినిమాలో కూడా కొన్ని లాజిక్ లేని విషయాలున్నా అవి ఆడియన్స్‌ని అంతగా ఇబ్బంది పెట్టవ్. అపార్థం చేసుకొని విడిపోయిన భార్యకు తానేంటో అర్థం కావాలని తపించే భర్త కథ ఇది. దూరమైన బిడ్డలను అక్కున చేర్చుకోవాలని తహతహలాగే ఓ తండ్రి కథ ఇది. ఈ కథ చుట్టూ వినోదాన్ని మేళవించి జనరంజకంగా మలిచాడు దర్శకుడు అనిల్ రావిపూడి. ప్రధాన పాత్రల మధ్య ఏర్పాడే ఆయా పరిస్థితుల నుంచి పుట్టే కామెడీనే ఈ సినిమాలో ఆద్యంతం కనిపిస్తుంది. సిట్యువేషనల్ కామెడీ కావడంతో సినిమా ఎక్కడా విసుగు రాలేదు. ప్రథమార్థం పాత్రల పరిచయాలు, హీరోహీరోయిన్లు కలవడం, విడిపోవడం, దానికి సంబంధించిన పరిస్థితుల నేపథ్యంలో సాగింది. సమస్యలు సీరియస్‌వే అయినా.. చెప్పడం మాత్రం వినోదంగా చెప్పాడు. ఈ కథలో విలన్ పాత్ర గురించి ప్రత్యేకించి చెప్పాలి. చిరంజీవి సినిమాల్లో విలన్ అంటే అత్యంత శక్తిమంతుడిగా, ప్రమాదకారిగా కనిపిస్తాడు. కానీ ఈ సినిమాలో ప్రధాన విలన్ ఓ కామన్ మ్యాన్ కావడం విశేషం. అతను విలన్‌గా మారే పరిస్థితులు కూడా లాజికల్‌గానే అనిపిస్తాయి. అసలు విలన్ కామన్ మ్యాన్ అవ్వడం వల్లే ఈ కథలో ఆసక్తి ఇంకాస్త పెరిగిందనాలి.ద్వితీయార్థం కొంతభాగం కాస్త సీరియస్ వేలో సాగినా.. చివరి 20 నిమిషాలు వెంకటేశ్ ఎంట్రీతో సినిమా మళ్లీ వినోదంవైపు టర్న్ తీసుకున్నది. వెంకీగౌడాగా తెరపై వెంకటేశ్ చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఓ విధంగా ఆయన ఉన్నంతవరకూ తెరపై అందర్నీ డామినేట్ చేశారు. తెరపై చిరంజీవి, వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో సందడి చేయడం.. అభిమానులకే కాదు, సగటు ప్రేక్షకుడికి కూడా కన్నుల పండుగ అనిపించింది. శంకరవరప్రసాద్‌గా చిరంజీవి అభినయం గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఇలాంటి పాత్రలు ఆయన కేక్‌వాక్. ఎప్పటిలాగే తనదైన యాక్షన్, కామెడీ, ఎమోషన్స్‌తో ఆడియన్స్‌ని అలరించారు చిరంజీవి. సరదాగా ఉన్నప్పుడు 'చంటాబ్బాయి'ని గుర్తు చేస్తూ.. అవసరమైనప్పుడు రౌడీ అల్లుడ్నీ, ఘరనామొగుడ్నీ యాదికి తెస్తూ.. పాటల్లో 'కొండవీటి దొంగ'ను.. యాక్షన్‌లో 'గ్యాంగ్ లీడర్'ని గుర్తు చేస్తూ వింటేజ్ మెగాస్టార్ తెరపై సాక్షాత్కరించారని చెప్పక తప్పదు. ఇక ఇందులో చిరంజీవికి సమానమైన పాత్ర నయనతారది. ఆ పాత్రలో ఉండే దర్పం, అభిజాత్యాన్ని అద్భుతంగా పలికించింది నయనతార. ఆమె చేయడం వల్ల ఆ పాత్రకు నిండుదనం వచ్చిందని చెప్పొచ్చు. ఇక సచిన్ ఖేడేకర్‌ది ఇందులో కీలకమైన పాత్ర. ఎప్పటిలాగే తనదైన అభినయంతో ఆయన ఆకట్టుకున్నారు. మిగతా నటీనటులంతా తమదైన పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. ఇక చివరిగా వెంకటేశ్ చివరి 20 నిమిషాలు ఆయన సినిమాలో కనిపిస్తారు.








# తెలుగుతెరపై సంక్రాంతి సందడి

## రాజాసాబ్‌తో మొదలైన వసూళ్ల జోరు

సంక్రాంతి పండగకు వచ్చే ప్రతి సినిమానీ ప్రేక్షకులు ఆదరిస్తారనే ఓ భరోసా పరిశ్రమలో కనిపిస్తుంటుంది. అందుకే పండగే లక్ష్యంగా పలు సినిమాలు తెరకెక్కుతూ ప్రేక్షకుల ముందుకొస్తుంటాయి. ఈసారి పండగకు ప్రేక్షకుల ముందుకొస్తున్న తెలుగు సినిమాలు... ఐదు. వాటిలో అగ్ర కథానాయకుల సినిమాలున్నాయి, యువ తారల సినిమాలూ ఉన్నాయి. వీటన్నిటి థియేట్రికల్ వ్యాపార లావాదేవీల విలువ రూ.600 కోట్లు పైమాటే అనేది పరిశ్రమ వర్గాల లెక్క. ఇదివరకు ఏ సీజన్‌లోనూ ఇంత భారీ స్థాయిలో లావాదేవీలు జరగలేదు. ఈ సినీ సంక్రాంతి ఎంత తిరిగి రాబట్టుకుంటుందో కానీ... ప్రేక్షకుల్లో ఉత్సాహం మాత్రం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి కథానాయకుడిగా నటించిన 'మన శంకరవరప్రసాద్‌గారు' చిత్రాలు ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చాయి. తెలంగాణలో ముందస్తు ప్రదర్శనలు లేకపోయినా, తొలి ఆట తర్వాత మిశ్రమ స్పందన వచ్చినా 'ది రాజాసాబ్' తొలి రోజు వసూళ్లు అదిరి పోయాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభాస్ మేనియాకి తగ్గట్టుగానే తొలి రోజూ రూ.112 కోట్లు వసూళ్లు వచ్చాయని నిర్మాత తెలిపారు. రెండో రోజూ స్థిరమైన వసూళ్లతో సినిమా థియేటర్లని కళకళలాడించింది. సినిమాకి మిశ్రమ స్పందన లభించిన తర్వాత చిత్రబృందం వెంటనే స్పందించి, కొన్ని కొత్త సన్నివేశాల్ని జోడిస్తూ అనవసరమైన సన్నివేశాల్ని తొలగించి సినిమాకి వేగం పెరిగేలా చేసింది. అమెరికా మార్కెట్‌లో ఈ సినిమా ఇప్పటికే 2 మిలియన్ డాలర్ల మార్క్‌ని అధిగమించింది. ఆదివారం రాత్రి ప్రత్యేక ప్రదర్శనల తోనే విడుదలైన చిరంజీవి 'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమాకీ అదిరిపోయే ప్రారంభం దక్కింది. అమెరికాలో ప్రీమియర్ షోలతోనే ఈ సినిమా మిలియన్ డాలర్ మార్క్‌కి చేరువైపోయింది. అగ్ర కథానాయకులు చిరంజీవి, వెంకటేశ్ కలిసి నటించిన సినిమా కావడం, విజయాలకి కేరాఫ్‌గా నిలుస్తున్న అనిల్ రావిపూడి దర్శకత్వం వహించడంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటైన ప్రారంభ వసూళ్లతోనే ఈ సినిమా ప్రదర్శితమవుతోంది. ఈసారి విడుదలవుతున్న ప్రతి సినిమా కూడా వినోదానికి గ్యారెంటీ అన్నట్టుగా ఊరించాయి. అన్ని సినిమాలూ కుటుంబ వినోదంతో రూపొందిన సినిమాలు కావడమే అందుకు కారణం.13న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 14న నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు', అదే రోజున శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి' చిత్రాలు విడుదలవుతున్నాయి. వీటి ప్రచార చిత్రాలు వినోదంతో ఊరిస్తున్నాయి. మిగతా సినిమాలతో పోలిస్తే, ఈ మూడు సినిమాలు పరిమిత వ్యయంతో రూపొందినవే. అయితే పండుగ సందర్భంగా ఇంటిల్లిపాదినీ అలరించే వినోదంతో వచ్చిన చిన్న సినిమాలూ గతంలో ఘన విజయాల్ని అందుకున్నాయి. అందుకే చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి పండగ సినిమాపైనా ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి.







PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154